వైదిక వచనాలయంలో అన్నప్రసాదం

కార్యక్రమంలో పాల్గొన్న వస్త్రాల వ్యాపారి గోపాల్ దాస్ అగర్వాల్,ఫంకజ్ అగర్వాల్ తదితరులు

చార్మినార్,ఆగష్టు 13 ప్రభాతవార్త : అధిక మాసం సందర్భంగా ఘాన్సీ బజార్‌లోని వైదిక వచనాలయంలో ఆది వారం అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది.బేగంబజార్, మూసా బౌలి, ఘాన్సీ బజార్,కోకరివాడి,షక్కర్‌కోట,ఝూలా,ఆన ద్‌గల్లీ, చార్‌మహల్,పెట్లాబూర్జుతో పాటు పలు ప్రాంతా లకు చెందిన బ్రాహ్మణులు ఈ అన్న ప్రసాదం కార్యక్ర మంలో పాల్గొన్నారు. బ్రాహ్మణులకు డబ్బులు, ఇతర వస్తువులను అంద జేశారు. వస్త్రాల వ్యాపారులు గోపాల్ దాస్ అగర్వాల్, పంకజ్ అగర్వాల్,ప్రియాంక అగర్వాల్,స్నేహ అగర్వాల్‌లు పాల్గొన్నారు.

గద్దర్‌కు నివాళ్లు

తుకారాంగేట్ చౌరస్తాలో యుద్ధ నౌక గద్దర్‌కు నివాళులర్పిస్తున్న ఆదం విజయ్ కుమార్, కూరగాయల రాజు తదితరులు

అడ్డగుట్ట, ఆగస్టు 13 ప్రభాతవార్త: ప్రజా గాయకుడు, యుద్ధనౌక గద్దర్ ఆట,పాటలతో గద్దర్ చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని మాజీ కార్పొరేటర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆదం విజయ్ కుమార్ తెలిపారు. తుకారాంగేట్ లాలాగూడ రైల్వే గేట్ ప్రాంతానికి చెందిన కూరగాయల రాజు ఆధ్వర్యంలో తుకారాంగేట్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ప్రజా గాయకుడు గద్దర్,సాయిచంద్‌ల సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తెలుగు రాష్ట్రాల ప్రజలకు పీడిత ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కూరగాయల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : లాస్య నందిత



కార్మాన అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న లాస్య నందిత

కంటోన్మెంట్, ఆగస్టు 13 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో అరోగ్యంగా జీవించాలని కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతుర్లు, మాజీ కార్పొరేటర్ లాస్య నందిత, నివేదితలు తెలిపారు. శ్రావణ మాస బోనాల మహోత్సవాలను పురస్కరించుకొని కంటోన్మెంట్ 5,3 వార్డుల లోని వివిధ ప్రాంతాల్లోని పలు అమ్మవారి దేవాల యాల్లో నిర్వహించిన బోనాల వేడుకలకు వారు పాల్గొ ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయి న్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మ ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్లు దేవులపల్లి శ్రీను, భాస్కర్ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయ కులు పనస సంతోష్, సదానంద్‌గౌడ్, నిత్యానంద్, వాజీద్ పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలో హర్ ఘర్ తిరంగా

కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, కాటేదాన్ పోస్టాఫీస్ ఉద్యోగులు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగష్టు 13 ప్రభాతవార్త : భారత దేశ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధాన మంత్రి నరే ంద్ర మోదీ పిలుపు మేరకు ఈ నెల 14వ తేదీ సోమవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో దాదాపు వెయ్యి ఇళ్లకు జాతీయ జెండాలను అంద జేయనున్నామని తెలియజే శారు. ప్రతీ ఒక్కరూ జాతీయ పతాకాన్ని తప్పకుండ ఎగురు వేయాలని ఆయన కోరారు.కాగా కాటేదన్ తపాలా శాఖ కార్యాలయం ఉద్యోగులు ఆదివారం కార్పొరేటర్‌ను కలిసి జాతీయ పతాకాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పోస్టాఫీస్ ఎస్ఒ పి.బుచ్చన్న,పోస్ట్ మాస్టర్ టి.శివకుమార్,పోస్ట్ మ్యాన్ జె.జాబిల్లి,ఎ.ప్రత్యూష,ఆర్ శివ,గణేష్,రమేష్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

16 నుంచి రెండవ ఎఎన్ఎంలు నిరవధికంగా సమ్మె

సైఫాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త: రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్‌లోని పిహెచ్‌సి, యుపిఎస్‌సి, ఆర్‌బిఎస్‌కేలలో పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎంలందరిని బేషరుతుగా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16వ తేదీ నుంచి నిరవధికంగా సమ్మె నిర్వహిస్తారని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా హెచ్చరించారు. గత సంత్సర కాలంగా రెండవ ఎఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని పర్మినెంట్ చేయాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. అంతేకాకుండా నోటిఫికేషన్‌ను జారీ చేసిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర రెండవ ఎఎన్ఎంల యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎం.నర్సింహ్మా మాట్లాడుతూ పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ రెండవ ఎఎన్ఎంలకు కేవలం అంతరంగిక పరీక్షలు నిర్వహించి రెగ్యులరైజ్ చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాట ప్రసాద్, నాయకులు తోట రామాంజనేయులు, ఎం. రాంమోహన్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మణిపూర్ హత్యాకాండ, దళితులపై అత్యాచారాలకు

నిరసనగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బహిష్కరణ

దళిత బహుజన పార్టీ పిలుపు

మీడియాతో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త: మణిపూర్ హత్యాకాండ, దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న హత్యాచారాలకు నిరసనగా ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బహిష్కరిస్తున్నామని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఎడిఎస్ఎఫ్ జాతీయ ఫ్రంట్ కన్వీనర్ వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. ఆదివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత జాతులపైన ప్రతి రోజు దాడులు, హత్యలు జరుగుతుంటే ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వంగాని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కెసిఆర్, జగన్‌రెడ్డి స్పందించకుండా దళితుల పట్ల కుల వివక్షతతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అన్ని రంగాలలో దళితులకు అన్యాయమే జరుగుతుందన్నారు. అసలు దళితులకు స్వాతంత్ర్యమే రాలేదని ఆగస్టు 15 అనే రోజు దోపిడీ కులాల వాళ్ళదేనని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరం సతీష్‌కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి దేవులూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్

నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ప్రసన్న రామ్మూర్తి

చిక్కడపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త: గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్. రంగనాథన్ అని హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ప్రసన్న రామ్మూర్తి అన్నారు. ఆదివారం గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్.రంగనాథన్ జయంతి కార్యక్రమం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. గ్రంథాలయ ఉద్యమంలో అనేకమంది పాలపంచుకున్నారని అన్నారు. ఆయన జయంతి రోజున జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకోవడం విశేషమని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్టూరు పద్మజ, గ్రేడ్-1 గ్రంథపాలకురాలు సుబ్బలక్ష్మి, హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ సిబ్బంది, పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

నార్సింగి, ఆగస్టు 13 ప్రభాతవార్త : విద్యుత్ లైన్ల మధ్య మరమ్మత్తుల కోసం ఈ క్రింది ప్రాంతాలలో నేడు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని హిమాయత్ నగర్ ఏఈ పి.శ్రీనివాస్ తెలిపారు. 11.కేవీ హైదర్షాకోట్ పీడర్ 33/11కేవీ గంధంగూడ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10.గంటల నుంచి మధ్యాహ్నం 2.గంటల వరకు వెంకటేశ్వర కాలనీ, డైమండ్‌వ్యాలీ, ప్రశాంత్‌నగర్, బృందావన్ కాలనీ, నర్సారెడ్డి కాలనీ, పద్మశ్రీహిల్స్, పావని హార్మోని, పావని పెటల్స్, తిరుమల గార్డెన్, బండ్లగూడ గ్రామం, 33/11కేవీ స్నేహితాహిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలోని పిఅండ్‌టీ కాలనీ, స్పెషల్ బ్లాక్, కీర్తి, రిచ్‌మండ్ విల్లాస్, విద్యానగర్, వీకర్ సెక్షన్ కాలనీ, హైదర్షాకోట్ ప్రాంతాలలో మధ్యాహ్నం 2.గంటల నుంచి సాయంత్రం 6.గంటల వరకు కరెంటు కోతను విధిస్తున్నామని, ఇందుకు విద్యుత్ వినియోగదారులంతా మాకు సహకరించాలని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలి

ఏకం సనాతన్ భారత్ దళ్ రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అంకుర్ శర్మ

ఫొటోరైటప్: సమావేశంలో మాట్లాడుతున్న ఏకం సనాతన్ భారత్ రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అంకుర్ శర్మ

ధర్నాచౌక్, ఆగస్టు 13, ప్రభాతవార్త: హిందూ సంస్కృతి, సాంప్రదాయాల ను పరిరక్షిం చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఏకం సనాతన్ భారత్ దళ్ రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అంకుర్ శర్మ పిలుపునిచ్చారు. ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని జగదీష్ మందిర్‌లో ఏకం సనాతన్ భరత్ దళ్ రాజకీయ పార్టీ ఆవిర్భావ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన, విధాన, లోక్‌సభ, రాజ్యసభలలో హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించే ప్రజా ప్రతినిధులు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మన సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరు తమ భుజ స్కందాలపై వేసుకొని పనిచేయాలని సూచించారు. దేశ వ్యాప్తంగా ఏకం సనాతన భారత్ రాజకీయ పార్టీని విస్తరింప చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. హిందువుల వికాసం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం కృషి చేసే వారికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజీవ్‌షా, ఉపాధ్యక్షులు నరేంద్రకుమార్ చతుర్వేది, ప్రధన కార్యదర్శి అమృత్ పటేల్, డిప్యూటి సెక్రటరీ నవోదయ కాంత్, కోశాధికారి గీతేష్‌లతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ నేతలు, హిందువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అమ్మ ఆశీర్వాదం అందించాలి

బేగంపేట ఆగస్టు 13,ప్రభాతవార్త : బోనాల జాతర సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఖార్కానాలోని మహంకాళీ దేవాలయాన్ని కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్ సందర్శించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు శ్రీగణేష్ తో పూజలు నిర్వహింపజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలందరికీ అమ్మ ఆశీర్వాదం అందించాలని కోరారు.ప్రజలను వ్యాధుల బారిన పడకుండా కాపాడే తల్లి మహంకాళీ తల్లి అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్,రాజు యాదవ్,భాస్కర్‌గౌడ్,భిక్షపతి,మల్లేష్,విష్ణు,రాజుగౌడ్,శరత్,లికేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు : మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి

రహమత్‌నగర్‌లో పాదయాత్రలో పాల్గొన్న నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, ఆగష్టు 13, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే నాయకులు కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని ప్రజలు ఎపుడు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని జూబ్లిహిల్స్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్‌డి.లియాకత్ ఆలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. పెద్దఎత్తున నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీరామ్ నగర్‌లోని ముబారక్ హోటల్ వద్ద నుంచి ప్రారంభమయిన పాదయాత్ర బస్తీలలోని ఇంటింటికి వెళ్ళి ప్రజలందరిని ఆప్యాయతతో పలకరించారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. సంజయ్‌నగర్‌లో సంక్షేమ సంఘం అధ్యక్షులు తిరపతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బస్తీ వాసులు పివిఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్కడి నుంచి బోరబండ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆశోక్ ఆధ్వర్యంలో బోరబండలో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలనుంచి అనూహ్య స్పందన ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికలకు ప్రజలు సమాయత్తంగా ఉన్నారని పివిఆర్ వాళ్ళ కుటుంబంలో ఒకనిగా చూసుకుంటున్నారని అన్నారు.తొందరలో అధికార పార్టీకి చెందిన కొందరు కార్పోరేటర్‌లు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మొదటి నుంచి కూడా కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అనీ వారి కోసం అహర్నిశలు కృషిచేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కబీర్, వినోద్ కుమార్‌గౌడ్, మహమద్ జావేద్, సికిందర్, ఇబ్రహీం, హరుణ్, ధనవీర్, దూడల రవిగౌడ్, వెంగళరావునగర్ అధ్యక్షులు సుశీల్‌కుమార్, ఎర్రగడ్డ అధ్యక్షులు కృష్ణకుమార్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ముప్వా పద్మావతి రంగయ్య పురస్కారాల ప్రదానోత్సవ సభ

ముప్వా పద్మావతి రంగయ్య పురస్కారాల ప్రదానోత్సవ సభ నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త: తెలంగాణ సాహితీ, జాషువా సాహిత్య వేదిక, ముప్వా పద్మావతి రంగయ్య ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ముప్వాపద్మావతి రంగయ్య పురస్కారాల ప్రదానోత్సవ సభ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముప్వాపద్మావతి రంగయ్య పురస్కారాలను 2021 ఏడాదికి ఖాదర్ మొహియుద్దీన్, 2022 ఏడాదికిగాను ప్రముఖ పత్రికా సంపాదకులు కె.శ్రీనివాస్‌కు అందించారు. అలాగే ప్రముఖ కవి, రచయిత అవంత్స సోమసుందర్ పురస్కారాన్ని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారికి అందించారు. ఇదే సభలో నవ స్వరాంజలి పురస్కారాలు-2022లను నవ కవులు, రచయితలైన సుంకర గోపాల్, ఎన్.లహరి, గూండ్ల వెంకటనారాయణ, లావణ్య, సైదేశ్వర్, స్ఫూర్తి కందివనం, ఎస్.విద్యాసాగర్, రూపా రుక్మిణీ, మహ్మద్ గౌస్, షేక్ రిజ్వానాలకు అందించారు. అనంతరం అనితరుడు (ముప్వా శ్రీనివాసరావు కవితాంతరంగ విశ్లేషకులు)ను ఆచార్య కొలకలూరి ఇనాక్ ఆవిష్కరించగా దృశ్యం(576 మెగా పిక్సెల్) పుస్తకాన్ని కె.శివారెడ్డి, లక్కూరు ఆనంద కన్నడ అనువాదం చేసిన సమాంతర ఛాయలు గ్రంథాన్ని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్ ఆవిష్కరించారు. కాగా శాంత సుందరి రచించిన హిందీ అనువాధం చేసిన సమాంతర ఛాయలు గ్రంథాలను సాహితీవేత్త నగ్నముని ఆవిష్కరించారు. ఈ సభలో తెలంగాణ ప్రెస్ అకాడమిచైర్మన్ అల్లం నారాయణ, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, జాతీయ కవి సుద్దాల అశోక్‌తేజ, వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్, ఐవి.రమణరావు, కాత్యాయని విద్మహే, మెర్సీ మార్గరేట్, అనంతోజు మోమనకృష్ణ, అనీల్ డ్యానీ, ఎస్.రఘు, కోయ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా కావడి యాత్ర

మచిలేశ్వర స్వామి ఆలయానికి కావడి యాత్రతో వస్తున్న భక్తులకు శీతలపానీయాలు పంపిణీ చేస్తున్న శ్రీహరిహర సేవా సమితి సభ్యులు

నార్సింగి, ఆగస్టు 13 ప్రభాతవార్త : ఆదివారం గండిపేట మండలంలోని నార్సింగి, మంచిరేవుల గ్రామాలలో నిర్వహించిన కావడి యాత్ర కన్నుల పండువగా జరిగింది. వందలాది మంది భక్తులు భగవన్నామ స్మరణం చేస్తూ హైదరాబాద్‌లోని ధూల్‌పేట నుంచి మంచిరేవులలోని మచిలేశ్వర స్వామి ఆలయం వరకు పాదయాత్రగా వచ్చారు. దారి పొడువునా శ్రీహరిహర సేవా సమితి ప్రతినిధులు భక్తులకు శీతల పానీయాలు, పళ్లు పంపిణీ చేశారు. స్వాగత వేదికలు ఏర్పాటు చేసి భక్తి గీతాలను వినిపిస్తూ, భక్తులలో మరింత జోష్‌ను నింపారు. ఉత్తర భారతానికి చెందిన భక్తులు గంగా,యమున,గోదావరి, కృష్ణ, కావేరీ నదుల జలాలతో కావడి యాత్రను నిర్వహించి శివలింగానికి భక్తి,శ్రద్ధలతో అభిషేకం చేశారు. ఈ సాంప్రదాయాన్ని గత 16.ఏళ్ల నుంచి నిరాటంకంగా నిర్వహిస్తూ వస్తున్నారు. కావడి యాత్ర అనగానే భక్తులలో ప్రత్యేక ఉత్సాహం వస్తుందని, ఏటేటా ఈ యాత్రలో భక్తజనుల సంఖ్య పెరుగుతూనే ఉండడమే ఇందుకు నిదర్శనం. ఎవరి ధర్మాన్ని వారు ఆచరించడం, భావి తరాలకు అందించడం కోసం ఇలాంటి యాత్రలు, పర్వదినాలు ఉపకరిస్తాయని వయోజనులు తెలిపారు. ప్రజలలో మంచిని పెంచే ఏ పని చేసినా ప్రజలు ఆదరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరిహర సేవా సమితి సభ్యులు విజేందర్‌సింగ్, హేమంత్‌సింగ్, తలారి ప్రేమ్‌కుమార్, భోగాల శ్రీనివాస్, కొరివి గణేష్, తలారి రమేష్, అరుణ్ కుమార్, అంకం గోపాల్, నరేందర్, మల్లేష్, అరుణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ మేయర్ బండకార్తికరెడ్డి

తార్నాకలో హర్ ఘర్ తిరంగా

తార్నాక, ఆగస్టు 13 ప్రభాతవార్త: ఆజాదీగా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం తార్నాకలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు మాజీ మేయర్, బిజేపి రాష్ట్ర నాయకురాలు బండ కార్తిక చంద్రారెడ్డి తార్నాకలోని ఆమె నివాసంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా కార్తిక రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తమ ఇండ్లపైన జాతీయ జెండాను ఆవిష్కరించి తమ దేశభక్తిని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు గోపాల్, బిజేపి డివిజన్ అధ్యక్షులు రామువర్మ, జిల్లా కార్యదర్శి మల్లి కంటి వీరన్న తధితరులు పాల్గొన్నారు.

బాస్ సంస్థ సేవలు బేష్

గవర్నర్ దత్తాత్రేయ

హర్యానా గవర్నర్ బండారును కలిసిన బాస్ ప్రతినిధులు విజయ్ బాస్కర్, రాకేష్‌లు

అప్జల్‌గంజ్,ఆగస్టు 13ప్రభాతవార్త: వివిధ కారణాలతో తల్లి దండ్రులను కోల్పోయిన అనాథ చిన్నారులను అక్కున్న చేర్చుకుని మరో పక్కా వరద ప్రభావిత బాధిత కుటుంబాలకు బాస్ సంస్థ అండగా నిలవడం గొప్ప విషయమని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.ఇటీవల కాలంలో భారీ కురిసిన వర్షాలకు ములుగు జిల్లాలోని మేదారం,రెడ్డిగూడెంలో వరద వల్ల సర్వసం కోల్పోయిన సుమారు 200 వందల కుటుంబాలకు బాస్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను అందచేసినట్లు తెలిపారు. వంటపాత్రలు,చిన్నారులకు ఆటవస్తువులు, నోట్ పుస్తకాలను అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి విజయ్ బాస్కర్,కోశాధికారి మెడిశెట్టి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.కాగా ప్రకృతి విపత్తులో సర్వసం కోల్పోయిన వారిని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవాలని దత్తన్న పిలుపు నిచ్చారు.

గద్దర్ మృతి తెలంగాణకు తీరని లోటు : ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి,ఆగష్టు 13 ప్రభాతవార్త : ప్రజా గాయకుడు,కవి,రచయిత గద్దర్ మృతి తెలంగాణకు తీరని లోటని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. కాటేదాన్ గణేష్ నగర్ బస్తీ వాసులు ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.ప్రజా గాయకుడు గద్దర్ చిత్ర పటానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా గాయకుడు గద్దర్ తెలంగాణ పాటకు ప్రపంచ కీర్తిని తెచ్చారని తెలిపారు. క్రిష్ణ, అమరేష్‌తో పాటు గణేష్ నగర్ బస్తీ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ముందుకు

మంత్రి తలసాని

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను భారీ గజమాలతో సన్మానిస్తున్న బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్త,ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్‌లు

గోషామహాల్, ఆగస్టు 13ప్రభాతవార్త: భారత దేశంలోని ఏ రాష్ట్రంలో జరుగని అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అని తెలంగాణ పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెల్లడించారు. ఆదివారం గన్‌ఫౌండ్రి డివిజన్ మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్త ఆధ్వర్యంలో అశోక్ పంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మరాఠ ఏక్తా మంచ్‌కు చెందిన మరాఠ మహిళలు,యువకులు పెద్ద ఎత్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.వారికి బిఆర్ఎస్ కండువాలను కప్పారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 24గంటల పాటు విద్యుత్,ఇంటింటికి మంచినీరు.రైతులకు రైతుబంధుతోపాటు రుణమాఫీ, బిసి బంధు,దళిత బంధు,మైనార్టీలకు రుణాలను అందిస్తున్నట్లుల తెలిపారు. ప్రతిపక్షాలైన బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు బిఆర్ఎస్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నట్లు దుయ్యబట్టారు.రాబోయే ఎన్నికల్లో బిజెపి ఉన్న మూడు స్థానాలు దక్కవన్నారు.కాంగ్రెస్ ఐదు స్థానాలు గల్లంతు అవుతాయని జోస్యం చెప్పారు.అన్నివర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో పాటు పడుతున్నట్లు చెప్పారు.ఈకార్యక్రమంలో గోషామహాల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకి షోర్‌వ్యాస్,గన్‌ఫౌండ్రి డివిజన్ మాజీ కార్పొరేటర్ పి.సంతోష్‌గుప్త,బిఆర్ఎస్‌నాయకులు ఉద్యమనేత ఆర్వీమహేందర్‌కుమార్, ఆలపురు షోత్తం,ఎస్.ధన్‌రాజ్,ముత్యాల గోవిందరాజు, కె.శ్రీనివాస్‌గౌడ్, అనిత, వినోద్ యాదవ్, మీసాల క్రాంతి వివిధ డివిజన్ల నుంచి బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను భారీ గజమాలతో సన్మానించారు.

కెసిఆర్‌ను ఎప్పటికి గుర్తుంచుకుంటారు

డాక్టర్ విజయలక్ష్మిని సన్మానిస్తున్న సర్పంచ్ రమేష్

బాల వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

హుస్నాబాద్, ఆగస్టు13, ప్రభాతవార్త మండలంలోని పందిల్ల గ్రామంలో ఆదివారం రోజున బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హుస్నాబాద్‌లోని విజయలక్ష్మి హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిభిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహి ంచడంతో పాటు మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిభిరంలో ఆ గ్రామ సర్పంచ్ రమేష్ మాట్లాడు తూ బాల వికాసస్వచ్ఛంద సేవా సంస్థ ద్వార ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తోందని, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. విజయలక్ష్మి హాస్పిటల్‌లో లాభాపేక్ష లేకుండా యాజమా న్యం, వైద్యులు వైద్య వృత్తినే గొప్పగా భావిస్తూ పేదలకు తక్కువ ఖర్చులో వైద్యం అందించడం అభినందనీయమన్నారు. ఈ ఆసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ విజయలక్ష్మిని శాలువాతో సత్కరించారు. ఈ కార య్రక్రమంలో ఎంపిటిసి బాణాల జయలక్ష్మి, ఉపసర్పంచ్ నెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులతో పాటు బాల వికాస కోఆర్డినేటర్లు జ్యోతి, నిర్మల పాల్గొన్నారు.

కాషాయ జెండా ఎగిరేందుకు కృషి చేయాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేందర్‌రెడ్డి

పార్టీ కండువా కప్పి యువతను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జేఎస్ఆర్

హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు13, ప్రభాతవార్త రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ గడ్డపై కాషాయ జెండా ఎగిరేందుకు పార్టీ నాయకులు, యువత కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రోజున పట్టణంలోని జేఎస్ఆర్ కార్యాలయంలో మండలంలోని నాగారం గ్రామానికి చెందిన పలువురు యువకులు పార్టీలో చేరగా వారికి సురేందర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు యువత ఆకరి ్షతులై పార్టీలో చేరుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, అనిల్, ఆంజనేయులు, లక్ష్మన్, మహేష్, అరుణ్, అజయ్, శ్రీకాంత్, రాజు, లోకేష్, ఆంజనేయులు సాగర్, రాజు, కుమార్, కోటేష్, వంశీ. అజయ్, అజయ్, హరీష్, ప్రశాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి దూరంగా..

రామాయంపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై పారుతున్న మురుగునీరు

చిన్నశంకరంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త: గ్రామాలలో మౌళిక వసతులు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీఠ వేసినప్పటికి కోన్ని గ్రామాలలో మాత్రం వసతుల కల్పన సరిగ్గా లేకపోవడంతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధి చెన్నాయి పల్లి గ్రామంలో మురుగు కాలువలు సరిగ్గా లేకపోవడంతో రామాయంపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై మురుగునీరు పారుతుంది. నీరు రోడ్డుపై నుండి పారడంతో రోడ్డుపై పాచు పేరుకుపోయి ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనచోదకులు తెలిపారు. మురుగునీరు ఉండటంతో దోమలు వ్యాప్తి చేందుతున్నాయని, దుర్వాసన వస్తుందని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి మురుగు నీరు కాలువలను ఏర్పాటు చేయించాలని వారు కోరుతున్నారు.

ఆర్థిక సహాయం అందజేత

చిన్నశంకరంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త: మండల పరిధి కొర్విపల్లి గ్రామానికి చెందిన ఎల్లం రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు ఊటబావిలో పడి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్ బాధిత కుటుంబసభ్యులకు రూ.10వేల రుపాయల నగదును పంపగా పట్టణ సర్పంచి రాజిరెడ్డి వారికి అందించారు. అలాగే ఇద్దరు పిల్లల పేరున రూ.25వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించాలని సభ్యులకు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి పద్మ, రంగారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన మండల రేషన్ డీలర్లు

ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సన్మానిస్తున్న రేషన్ డీలర్లు

కొల్చారం, ఆగస్టు13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ల కమీషన్ పెంచడంతో నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో ఆదివారం మండల రేషన్ డీలర్లు వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు మాట్లాడుతూ రేషన్ డీలర్ల కమీషన్ 70 రూపాయలు ఉండగా, 140 రూపాయలకు పెంచడంతో రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా డీలర్లకు ఆరోగ్య కార్డులు జారీ చేసి రూ.5 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించినున్నట్లు పేర్కొన్నారు. రేషన్ డీలర్లకు కమీషన్ పెంచినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజే స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గౌవర అధ్యక్షులు ఎన్. ప్రభాకర్‌గుప్త, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. ధనరాజ్, ఏగొండ, బాలరాజ్, దుర్గయ్య, శ్రీనివాస్, బొజ్జ వెంకటరమణ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పల్లకి సేవా కార్యక్రమం

హుస్నాబాద్, ఆగస్టు13, ప్రభాతవార్త సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సెప్టెంబరు 22,23,24వ తేదీలలో పుట్టపర్తి సాయిబాబా ప్రశాంతి నిలయంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి నిర్వహించే మహా రాజ సంకీర్థన సేవా (పూజ) కార్యక్రమానికి ఈ ప్రాంతంనుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సత్యసాయి సేవా సమితి కన్వినర్ దొడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి కోకన్వినర్ కొత్తపల్లి రవిందర్, యూత్ కన్వినర్ రవితేజ, కుమార్, జయ, లక్ష్మి, రాణి, జ్యోతి, శోభారాణి, హేమలత, లక్ష్మయ్య, జగదీశ్వర్‌చారి, వైకుంఠం, శ్రీనివాస్‌రావు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకుంటున్న భక్తుల దృశ్యం

భక్తులతో కిటకిటలాడిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం

కౌడిపల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్త: తెలంగాణ రా ష్ట్రంలోని మెదక్ జిల్లాలో రెండవ అతి పెద్ద జాతరగా పేరు గాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ తల్లికి అధిక శ్రావణ మాసం పురష్కారించుకొని ప్రత్యేక పూజలు జరిపించి, తమ మొక్కులు తీర్చుకొవడానికి ఆదివారం నాడు ఉదయం నుండి ఆలయం వద్ద భక్తులతో కిటకిటలా డింది. విద్యార్థులకు గత రెండు రోజులు సెలవులు వచ్చిన్నందున అమ్మవారి ఆలయాన్నికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. ఆలయ ఈఓ మోహన్ రెడ్డి, ఆలయ చైర్మెన్ తాళ్ల గోపాల్ రెడ్డి, ప్రధాన అర్చకులు శివప్పలు శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకం చేసి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, కుంకుమార్చన చేసిన తర్వాత భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించగా భక్తులు ఓడి బియ్యం పోసి, ప్రత్యేక పూజలు నిర వ్హించి, తమ మొక్కులను తీర్చుకొవడానికి పెద్ద సంఖ్యలో హాజరైనారు. భక్తులు శివసత్తుల విన్యాసాల నడుమ భక్తులు బోనాలను డప్పు చప్పులతో ఆలయం చుట్టు ఊరేగించి, భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మ వారికి బోనం నైవేద్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఓ. బి. మోహన్ రెడ్డి తన సిబ్బంది సహకారంతో గర్భ గుడిలోకి భక్తులకు దర్శినం కల్పించారు. అలాగే ఆలయంకు విచ్చేసిన భక్తులకు ఏలాంటి ఆసౌర్యాలు కల్గకుండ ఈఓ తన సిబ్బందితో మౌళిక వసతులు కల్పించారు. భక్తులకు ఆలయం ప్రాంగణంలో త్రాగునీటి సౌకర్యాలను అక్కడక్కడ ఏర్పాటు చేయడం వలన నీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఈఓ తెలిపారు. ఆలయ అభివృద్ధికి గాను దాతలు స్వచ్ఛందంగా విరాళాలను సమర్పించుకొవటానికి ముందుకు రావాలని ఈఓ విజ్ఞప్తి చేశారు. ఏది ఏమైనా రానున్న రోజుల్లో తునికి శ్రీ నల్ల పోచమ్మకు చాల పెద్ద ఎత్తున భక్తులు సందర్శించిడంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు వచ్చే అవకాశం లేకపోలేదని ఈఓ మోహన్ రెడ్డి ధీమ వ్యక్తం చేశారు. ఈ కార య్రక్రమంలో వీరితో పాటు ఆలయం జూనియర్ ఆసిస్టెంట్ వేంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు బండి సాయా గౌడు, భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

మహిళల సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం

-యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్

ఝరాసంగం, ఆగస్టు 13, ప్రభాతవార్త: మహిళల సాధికరత ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ అన్నారు. ఆదివారం ఝరాసంగంలో స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సాహించేందుకు తెలంగాణ యువజన కాంగ్రెస్ విభాగం శక్తి సూర్ షీ క్యాంపెయిన్ మొదలు పడుతున్నట్లు పేర్కొన్నారు. శక్తి సూపర్ షీలో ఇందిరా ఫెలోషిప్‌తో పాటు శక్తి క్లబ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా సమాజంలోని మహిళల కొరకు మహిళల్లో మార్పు కొరకు క్లబ్ ద్వార వారి సమస్యలను చెప్పుకునేందుకు ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. మహిళలు రాజకీయాల్లో చేరాలనేది ఇందిరా ఫెలో షిప్ ఆక్షాంక అన్నారు. ఫెలో షిప్ కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని, ధరఖాస్తు చేసుకున్న వారిలో ఎంపికైన సభ్యుల కొరకు పరీక్షతో పాటు ఓరియంటల్ ప్రోగ్రాం ఉంటుందన్నారు. ఈ నెల 15వ తారీఖున జండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం ఇందిరా ఫెలోషిప్ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

దేశ వ్యాప్తంగా శక్తి సూపర్‌షి కార్యక్రమం : కార్తీకగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తికగౌడ్

నార్సింగి, ఆగస్టు 13, ప్రభాతవార్తః

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ వ్యాప్తంగా మహిళల ఎదుగుదల కోసం శక్తి సూపర్ షి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళచే తిరంగా జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. సూపర్‌షి అనేది కాంగ్రెస్ పార్టీతో దేశవ్యాప్త అనుబంధాన్ని మరియు మహిళలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఇండియన్ యూత్ కాంగ్రెస్ యొక్క చొరవ అన్నారు. శక్తి సూపర్ షీతో ప్రతి మహిళను ఎనేబుల్ చేసి సాధికారిత కల్పించాలని మరియు మీలోని నాయకులను ప్రోత్సహించాలని మేము భావిస్తున్నామన్నారు. ప్రతి మహిళలోని శక్తిని శక్తివంతం చేసి విప్లవం, శక్తి సూపర్ షీతో ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకి, సోనియా గాంధీకి, ప్రియాంక గాంధీకి, రాహుల్‌గాంధీకి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి. వేణుగోపాల్‌కి, తెలంగాణ పార్టీ ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రేకి, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు టీపీసీసీ కార్యవర్గ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళల కోసం వితంతువులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు 4వేల చొప్పున పెన్షన్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఫ్రీ బస్సు సౌకర్యంలాంటి కార్యక్రమాలు ప్రత్యేకంగా మహిళల కోసం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దుబ్బాక పార్టీ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకం ఎగురవేసి మహిళలు, పార్టీ నాయకులు, యువకులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహం వరకు పాదయాత్రగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద ఇందిరమ్మ తోబుట్టువు అనే కార్యక్రమంలో బాగంగా వారి కుటుంబాలకు ఫిక్స్ డిపాజిట్ బాండ్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు కొత్తదేవిరెడ్డి, టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కర్నల్ శ్రీనివాస్‌రావు, నాయకులు సాయాగౌడ్, జలంధర్‌రెడినడ, కిష్టారెడ్డి, గుడిసెల ఆమోస్, మల్లేశం, ఐరేని సాయితేజగౌడ్, మంతూరి బాబు, మంతూరి ప్రసాద్, ఆది ముకుందం, మల్లికార్జున్, ఎండి ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ పట్టణంలో తిరంగా ర్యాలీ

గజ్వేల్ టౌన్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):

మేర మిట్టి - మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పేర్ల శ్రీనివాస్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో ఆదివారం గజ్వేల్ పట్టణంలోని పురవీధుల్లో తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని తూప్రాన్ రోడ్డు నుండి ప్రజ్ఞాపూర్ వరకు పెద్దఎత్తున ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో విశ్వగురువుగా నిలుస్తుందన్నారు. దేశ ఐక్యత కొరకు సాహసోపేతమైన 370 ఆర్టికల్ రద్దుచేసి, ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధి పథంలో ముందుకు నడపాలన్నారు. పది సంవత్సరాలలో దేశ రక్షణ రంగం చాలా పటిష్టంగా తయారైందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు ఉప్పల మధుసూదన్, వివిధ మండలాల అధ్యక్షులు కోదండం శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మన్నె శేఖర్, పెండ్యాల శ్రీనివాస్, మైస విజయ్, ఆర్‌కె.యాదవ్, కాశమైన నవీన్, గడ్డమీది ప్రశాంత్, శరత్, అశోక్‌యాదవ్, చింటు తదితరులు పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్‌లో కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

గులాబీ బాసులకు గులాంగిరి చేస్తేనే దళితబంధు

-రోడ్డెక్కిన దళితులు, నిలిచిన రాకపోకలు

జగదేవ్‌పూర్, ఆగస్టు 13 (ప్రభాతవార్త): గులాబీ బాసులకు గులాంగిరి చేస్తే నాయకులకు భజనలు కాసే వారికి మాత్రమే దళితబంధు పథకమా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ ఆదివారం జగదేవ్‌పూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దళిత సంఘాల సమావేశాలు నిర్వహించుకొని రోడ్డుపై ధర్నాలు, గ్రామపంచాయతీల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నిజమైన పేద దళితులకు దక్కని దళితబంధు ప్రభుత్వ పథకం ఎందుకంటూ నాయకుల తీరుపై దుమ్మెత్తిపోశారు. జగదేవ్‌పూర్ మండలంలో 105 మంది దళితులకు దళితబంధు వచ్చినట్లు కరపత్రం కనిపించడంతో శనివారం రాత్రి గ్రామాలలో దళితులు సమావేశాలు నిర్వహించుకున్నారు. ఒక్కో గ్రామంలో వందలాది మంది దళితులు ఉంటే ఎంపిక విధానంలో సరైన న్యాయం చేయలేదంటూ నాయకులను నిలదీశారు. ఆదివారం ఉదయం గ్రామపంచాయతీ ఎదుట నిరసన తెలియజేస్తూ రోడ్లపై ధర్నాకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం దళితులకు న్యాయం జరుగుతుందని అనుకుంటే వారి ఐక్యమత్యంలో చిచ్చు పెట్టిందన్నారు. మండలకేంద్రంతో పాటు నిర్మల్‌నగర్, బస్వాపూర్, తీగుల్, తిమ్మాపూర్‌తో పాటు మరికొన్ని గ్రామాల్లో ధర్నాలు నిర్వహించారు. నాయకులు దళితులకు తెలియకుండానే దళితబంధు లబ్ధిదారులను ఎంపిక చేయడమేమిటని ధర్నాకు దిగారు. వార్డు సభ్యులకు దళితబంధు రాసుకోవడం కాదు నిజమైన వారికి న్యాయం చేయాలన్నారు. నమ్మి ఓట్లు వేస్తే చేసే న్యాయం ఇదేనా అంటూ ధర్నాకు దిగారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో నిజమైన దళితులకు దళితబంధు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు మాత్రమే దళితబంధు ఇవ్వాలని, ఏమిలేని వారిని ఎంపికచేసి సామాజిక వర్గాలకు న్యాయం చేసేవిధంగా దళితబంధు అందించాలని కోరారు. ఇప్పటికైనా నాయకులు తీసిన లీస్టును పక్కనపెట్టి అర్హత కలిగిన వారికి దళితబంధు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం జగదేవ్‌పూర్ రహదారిపై సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

గందర గోళం తగదు-స్పష్టత ప్రకటించాలి

-విలేఖరులతో అఖిలపక్ష నాయకులు

విలేఖరులతో మాట్లాడుతున్న అఖిల పక్ష నాయకులు

జహీరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త: చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించకుండా రైతులు గందరగోళం పడేలా ప్రకటనలు చేయడం ఏమిటని అఖిలపక్ష నాయకులు విచారం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ చెరుకు రైతులకు చెల్లించాల్సిన బకాయి బిల్లులను ఎప్పటిలోగా చెల్లిస్తామన్న విషయం కర్మాగార యాజమాన్యంతో చెప్పించకుండా రైతులు అధైర్యపడొద్దని శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రకటించడం ఏమిటని వారు ప్రశ్నించారు. మంత్రి ఆధ్వర్యంలో సాగిన సమీక్షలు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, కేన్ కమీషనర్‌లు పాల్గొన్నారని, రైతులకు ఇప్పటిలోగా బిల్లులు చెల్లిస్తామని, కర్మాగారాన్ని ఎప్పటిలోగా ప్రారంభించేది కేన్ కమీషనర్‌తో ప్రకటిస్తే రైతులు ధైర్యంగా ఉండే అవకాశాలు ఉండేవన్నారు. ప్రభుత్వం సృష్టిస్తున్న గందరగోళం విసయమై నియోజకవర్గ పరిధిలోని గ్రామ గ్రామాన రైతుల అభిప్రాయం తీసుకుని త్వరలోనే మరో మారు సమావేశమై తగు చర్యల ఏర్పాటకు తేదిని ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మొగుడంపల్లి ఆశప్ప, నర్సింహారెడ్డి, కొండల్ రెడ్డి, గుండారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, జగదీష్, శేఖర్, అలెగ్జాండర్, అలీం, ప్రేమ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులను దొంగల్లా చూస్తున్నారు

-రాజీవ్‌రహదారిని దిగ్భంధించిన ముంపు గ్రామస్తులు

ముంపు గ్రామాల ప్రజలతో మాట్లాడుతున్న ఏసిపి రమేష్

గజ్వేల్, ఆగస్టు 13 (ప్రభాతవార్త): మల్లన్నసాగర్ ప్రాజెక్టు పూర్తయి రెండు సంవత్సరాలు కావస్తున్నా ముంపు గ్రామ ప్రజలకు నష్టపరిహారం చెల్లించడంలేదని ఆదివారం సింగాయిపల్లి రాజీవ్‌రహదారిని దిగ్భందించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు రాజీవ్‌రహదారిపై బైఠాయించడంతో మూడు కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ముంపు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ప్రజాప్రతి నిధులు మాట్లాడుతూ అధికారులు తమను దొంగల్లా చూస్తున్నారని, ఏ కార్యాలయానికి వెళ్ళినా మమ్మల్ని పట్టించుకోవడంలేదని, ముంపు గ్రామాల ప్రజలకు ప్రభుత్వం ఎన్నో రకాల ప్యాకేజీలు ఇవ్వాల్సి ఉండగా ఇంత వరకు ప్యాకేజీలు ఇవ్వకపో వడం సరైందికాదన్నారు. 10 ముంపు గ్రామాలకు గానూ కనీసం వైకుంఠ ధామం సైతం లేదని, ఏ సమస్య వచ్చినా అధికారులను అడిగితే చిన్నచూపు చూస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ సిద్దిపేటలో జరిగిన సభలో ముంపు గ్రామాల ప్రజలకు మరో వంద కోట్లు నిధులు ఇవ్వాలని చెప్పినప్పటికీ అధికారులు స్పందించడంలేదన్నారు. రాజీవ్‌రహదారిపై బైఠాయించడంతో గజ్వేల్ ఏసిపి రమేష్ జోక్యం చేసుకొని మీ ముంపు గ్రామాల సమస్యలను రెవెన్యూ అధికారితో మాట్లాడించి పరిష్కరించేవిధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

చేబర్తిలో కనువిప్పు

మర్కుక్, ఆగస్టు 13 (ప్రభాతవార్త): మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో శనివారం రాత్రి మర్కుక్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ శంకర్ కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజలకు సైబర్ నేరాలపై ఆట పాటలతో అవగాహన కల్పించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ మూఢనమ్మకాలపై, సోషల్ మీడియాలో వస్తున్న పలు వీడియోలను నమ్మరాదని తెలిపారు. చిన్న చిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని, ఆలోచించకుండా క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తం నాశనం చేస్తాయని, ప్రతి విషయంలో ప్రజలందరూ అవగాహన కలిగివుండాలని ఎస్ఐ శంకర్ సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు నిబంధనలు పాటించాలని కోరారు. బాలికల, మహిళల రక్షణకు పలు చట్టాలు ఉన్నాయని, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌చేసి ఇబ్బందులకు గురిచేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఆపదలో ఉన్నట్లయితే టోల్‌ఫ్రీ నెం.1930 లేదా 100 నెంబర్లకు ఫోన్‌చేసి సమాచారం అందించాలన్నారు. సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ స్వామి, పోలీస్ కళాబృందం సభ్యులు బాల్‌నర్సు, రాజు, రవీందర్, తిరుమల పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న దృశ్యం

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది

మెదక్ రూరల్, ఆగస్టు13 ప్రభాతవార్త:

సమాజంలో ఎన్నో వృత్తులు ఉన్నప్పటికీ ఉపాధ్యాయ వృత్తి అన్నింటికంటే గొప్పదని ఉపాధ్యాయులు దత్తాత్రేయ కులకర్ణి, అరవపల్లి శ్రీహరిలు అన్నారు. ఆదివారం స్థానిక జీకేఆర్ గార్డెన్స్‌లో గణేష్ స్టడీ పాయింట్ 1994-95 ఎస్ఎస్సీ బ్యాక్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఆ సమయంలో తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సాధరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి తాము ఎస్ఎస్సీ బ్యాచ్‌లో ఉన్నప్పుడు తమకు జరిగిన అనుభవాలను, అప్పటి గుర్తులను మననం చేసుకొని ఒకరికొకరు తెలుపుకొని ఆనందంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేశారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రసాద్, అశోక్, నారాయణ, పూర్వ విద్యార్థులు వీణ, శ్రీదేవి, దేవిలత, కవిత, స్వరూప, ప్రశాంతి, మాధవి, యోగి, రాజేందర్, కిషోర్, చంద్రశేఖర్, రాధాకృష్ణ, వీరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

టిహెచ్ఆర్ నగర్ యాదవ సంఘం నూతన కమిటీ నియామకం

పొన్నాల టిహెచ్ఆర్ నగర్ యాదవ సంఘ నూతన కమిటీ దృశ్యం

సిద్దిపేట రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త :

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల టిహెచ్ఆర్ నగర్ శ్రీ కొమురవెల్ల మల్లన్న యాదవ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డి.ఐలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సి.హెచ్.పర్శరాములు యాదవ్, సంయుక్త కార్యదర్శిగా వంశీకృష్ణ యాదవ్, కోశాధికారిగా కె.భిక్షపతి యాదవ్, కార్యదర్శులుగా సి.హెచ్.రామకృష్ణ యాదవ్, ఎస్.భాస్కర్ యాదవ్‌లను నూతన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గొర్రె కాపరుల సంఘం ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరియాదవ్ మాట్లాడుతూ నూతన కమిటీ సంఘం బలోపేతానికి సంఘం అభివృద్ధికి పాటుపడాలన్నారు. అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్యయాదవ్ తదితరులు మ

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

బెజ్జంకి, ఆగస్టు 13, ప్రభాతవార్త : మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచి అర్థిక సహాయాన్ని అందించి తమ స్నేహ బందాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన యాల్ల ఎల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎల్లారెడ్డితో పదో తరగతి విద్యనభ్యసించిన తోటి మిత్రులు బాధిత కుటుంబానికి రూ.10 వేల అర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు జెల్ల ఐలయ్య, దుంబాల రాజమహేందర్‌రెడ్డి, రెడ్డి జెఎసి మండల అధ్యక్షులు ముక్కిస తిరుపతిరెడ్డి, మిట్టపల్లి చెన్నారెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గృహహింస, బాల్యవివాహాల చట్టాలపై అవగాహన

మహిళలకు వివిధ చట్టాలపై అవగాహన గ్రామ సభలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, సర్పంచ్ తదితరులు

నర్సాపూర్, ఆగస్టు 13.ప్రభాతవార్త: మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామంలో గృహహింస, బాల్యవివాహాలు,వివిద చట్టాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమాబార్గవి అధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలంలో మహిళా గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ అధ్యక్షత వహించగా గ్రామ ఉప సర్పంచ్ కడారి నాగరాజు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మహిళా గ్రూపు సంఘాల సభ్యులు, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు,ఆశవర్కర్స్, సూపర్ వైజర్స్, భరోసా షీ టీమ్స్మీ హబ్ ఈ గ్రామ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సభలో పాల్గొన్న భరోసా షీ టీమ్స్ సఖి మీ హబ్ మహిళలకు ఏవిదంగా సహాయ పడతారు, ఏవిదంగా పనిచేస్తారు,ఆపదలో ఉన్నప్పుడుగాని ఏదైనా సహాయం కావాలి అన్నప్పుడు ఎవరిని సంప్రదించాలి ఎలా సంప్రదించాలి,ఒక సమస్య వచ్చినపుడు ఎలా ఎదుర్కొవాలి అన్నవిష యాలను చాలా క్లుప్తంగా మహిళలకు వివరించారు.సిడిపిఓ హేమా బార్గవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరళాకుమారి లు ఐసిడిఎస్ సేవల గురించి, తల్లిదండ్రులు గర్భిణీలు, బాలింతలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకో వాలని వివరంగా వారికి తెలియజేయడం జరిగింది.గ్రామంలోని అంగన్‌వా డిలో గల సమస్యలను ఫ్రీ స్కూల్ నిర్వహణ గురించి అక్కడున్న తల్లు లను అడిగి వివరాలను తెలుసుకోవడం జరిగింది.ఇక్కడ ఫ్రీ స్కూల్ నిర్వ హణ ఖచ్చితంగా చేసెలాగ చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇవ్వడ్డం జరిగింది. ఈ గ్రామంలోని మహిళలకు గృహహింస, బాల్యవివామాలు, పిఓసిఎస్ఓ చట్టాలపై,గర్భిణీ లు. బాలింతలు జాగ్రత్తలు తదితర ఆం శాలపై వారికి అవగాహన కల్పించడం జరిగిందని సిడిపిఓ హేమాబార్గవి వెల్లడించారు.

తుజాల్‌పూర్‌లో గంగమాతకు తెప్పోత్సవం

నర్సాపూర్, ఆగస్టు 13.ప్రభాతవార్త: మండల పరిధిలోని తుజాల్‌పూర్ గ్రామంలో ఆదివారం గ్రామస్తుల అధ్వర్యంలో గంగమాతకు తెప్పోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అంతేగాక గ్రామంలోని నల్లపోచమ్మ మాతకు,కట్టమైసమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ చెరవులో తెప్పోత్సవం ను చెరవులోకి వదిలారు. ఈసందర్భంగా గంగమ్మ మాతా మా గ్రామ ప్రజలనందరిని చల్లంగా చూడాలని గ్రామ సర్పంచ్ గాలి శ్రీరాములు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గాలి మహేశ్ గ్రామపెద్దలు తదితరులు అమ్మవార్లను వేడుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాలి శ్రీరాములు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గాలి మహేశ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వరిగుంతంలో సర్వ సభ్య సమావేశం నిర్వహణ

కొల్చారం, ఆగస్టు13 ప్రభాతవార్త: మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆదివారం వార్షిక సర్వ సభ్య సమావేశం జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్, స్థానిక సర్పంచి ఉమారాణి శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సమాఖ్య సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ఈసీ మెంబర్, వీవోఏ, సీసీ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. అనంతరం జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్, సర్పంచి ఉమారణిణి శ్రీకాంత్‌లను గ్రామ సంఘం సభ్యులు, మహిళలు ఘనంగా పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో ప్రేమ, లక్ష్మణ్, జ్ఞానేశ్వరీ, లక్ష్మీ, గ్రామ అధ్యక్షురాలు అనసూయమ్మ, గ్రామ సమాఖ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రంగంపేటను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నాం

సీసీ రోడ్డు వనులను ప్రారంభిస్తున్న దృశ్యం

కొల్చారం, ఆగస్టు13 ప్రభాతవార్త: నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి సహకారంతో రంగంపేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని సర్పంచి బండి సుజాత రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బండి రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, వార్డు సభ్యులు చిట్కుల సురేష్‌లు అన్నారు. మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో ఆదివారం అంతర్గత సీసీ రోడ్లు పనులను ప్రారంభించారు. రంగంపేట గ్రామంలో 1, 2, 3వ వార్డులను కలుపుతూ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో 20 లక్షల రూపాయల నిధులతో అంతర్గత సీసీ రోడ్ల పనులను సర్పంచి బండి సుజాత రమేష్ కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి సుజాత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిట్కుల సురేష్‌లు మాట్లాడుతూ నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అనినన విధాల అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బండి రమేష్, కొమ్ముల రవీందర్‌గౌడ్, వంజరి మల్లేశం, కంచర్ల నాగరాజు, గోపిగారి దుర్గేష్‌గౌడ్, బచ్చన్‌గారి సత్యాగౌడ్, జయరాజ్, శంకరయ్య, గౌస్‌పాషా, ఉప్పరి సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మన ఊరు మన బడి కార్యక్రమం ప్రారంభం

నర్సాపూర్, ఆగస్టు 13.ప్రభాతవార్త: సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లి గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంబిస్తున్నట్లు మండల విధ్యాధికారి బుచ్యానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని జక్కపల్లి గ్రామంలో నేడు అనగా సోమవారం ఉదయం 9 గంటలకు మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంబిస్తారని తెలిపారు. ఈకార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, సకాలంలో తరిలివచ్చి ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ బుచ్యానాయక్ కోరారు.

ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న బూచినెల్లి నాయకులు

బిఆర్ఎస్‌లో చేరిన బూచినెల్లి నాయకులు

జహీరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త: మండలంలోని బూచినెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, గ్రామ అధ్యక్షులు గోవింద్‌రెడ్డిలు తెలిపారు. బిఆర్ఎస్‌లో చేరిన ఆయా పార్టీల నాయకులకు ఎమ్మెల్యే మాణిక్‌రావు పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన మహేష్ (వార్డు సభ్యులు), దశరథ్, నర్సింలు, మల్లికార్జున్, శివకుమార్, ఆంజనేయులు, వెంకట్, మహేష్, మనోజ్, వీరన్న, నరేష్, సాయికుమార్, శ్రీకాంత్, అశోక్, పాండు, వీరేందర్, ప్రశాంత్, హేమంత్, గోపాల్, గాలెప్ప, శివరాజ్, సుధాకర్, రాజు, సుందర్, శంకరమ్మ, సుదర్శన్, రాజేశ్వర్, ప్రవీణ్, గౌతం, సాగర్, మాణిక్, దేవదాస్, దినేష్, నవీన్, దన్ను తదితరులను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రత్యేకంగా అభినందించి పార్టీకి స్వాగతం పలికారు.

ఏడుపాయల్లో భక్తుల సందడి

అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

పాపన్నపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకోవడతో ఆలయ పరిసరాల్లో అమ్మవారి నామస్మరణతో మారుమ్రోగాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి కుంకుమార్చన, ఓడి బియ్యం నింపి ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండ ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, పాలక మండలి సభ్యులు వెంకటేశం, మనోహర్, యాదగౌడ్, సాయిలు, పెంటయ్య, నాగభూషణం, మోహన్‌రావు, చక్రపాణి, ఆలయ ఇఓ సారశ్రీనివాస్, ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

స్నేహితుడి కుటంబానికి పూర్వ విద్యార్థుల అండ

మనూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త: మండలంలోని ఎల్గోయి గ్రామానికి చెందిన రమేష్ ఇటీవల ఆనారోగ్యంతో కానరాని లోకాలకు చేరిపోయిన విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసి తామున్నాం అని భరోసా కల్పించారు. 1997-98 విద్యా సంవత్స రంలో 10వ తరగతిలో కలిసి చదువుకున్న రమేష్ తిరిగిరాని లోకాలకు చేరిపోవడం బాధగా ఉందని పూర్వ విద్యార్థులు విచారం వ్యక్తం చేశారు. పూర్వ విద్యా ర్థులు రమేష్ భార్య చంద్రమ్మకు 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి అండగా మేముంటాం అని ధైర్యం నూరిపోశారు. కార్యక్రమంలో పూర్వ విద్యా ర్థులు విజయ్‌కుమార్, లింగం, అంజిరెడ్డి, సీతారాం, రవికుమార్, చంద్రకాంత్, విఠల్‌రెడ్డి, భాను ప్రకాశ్, సంగన్న, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

బిసి బంధు చెక్కులు అందించిన కార్పోరేటర్



బిసి బంధు చెక్కులను పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని బిసి కులవృత్తుల వారికి ఆదివారం స్థానిక కార్పోరేటర్ పుష్పనగేష్ బిసి బంధు చెక్కులను పంపిణి చేశారు. ఆదివారం డివిజన్ పరిధిలోని సండే మార్కెటలోని కార్పోరేటర్ కార్యాలయంతో పాటు జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిసి బందు మంజూరు అయిన వారికి చెక్కులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఆలూరి గోవింద్, సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, నాయకులు గడ్డం కుమార్, రవి, సీఎం మల్లేశ్, మంగలి మాణయ్య, మంగలి జగన్, చాకలి సాయి కిరణ్, వడ్ల శ్రీను, వడ్ల ఉదయ్‌కుమార్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తిరంగ బైక్ ర్యాలీ

బిజెపి ఆధ్వర్యంలో సాగిన తిరంగ బైక్ ర్యాలీ దృశ్యం

నర్సాపూర్, ఆగస్టు 13.ప్రభాతవార్త: మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమంలో బాగంగా ఆదివారం నర్సాపూర్ పట్టణంలో బిజెపి పార్టీ అధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీ ని ప్రారంభించారు.ఈ మేరకు బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మేరి మాటి మేరా దేశ్ కార్యక్రమంలో తిరంగ బైక్ ర్యాలీని ప్రారంభించి నర్సాపూర్ పట్టణం లోని అన్ని వీధుల గుండా ప్రధాన రోడ్డుల మీదుగా సాగింది. ఈ తిరంగ బైక్ ర్యాలీలో బిజెపి జిందాబాద్ ,ప్రదాన మంత్రి నరెంద్ర మోడి జిందాబాద్ అంటు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మెరళీయాదవ్, బిజెపి ఓబిసి జిల్లా అధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్,సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి నర్సాపూర్ బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గాంధీభవన్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

చిన్నశంకరంపేట,ఆగస్టు 13, ప్రభాతవార్త:

జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు అశోక్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భాగ్యనగరంలోని గాంధీభవన్‌కు తరలివెళ్లారు. ఆదివారం నాడు ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన సభలో పాల్గొనేందకు కాంగ్రెస్ శ్రేణులు అశోక్ ఆధ్వర్యంలో మండలం నుండి బారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆఫీస్ మోల్ సబ్ ఓయ్, జేపీసీ నాయకులు మోహన్ నాయక్, రవిచంద్, నరేష్ నాయక్,సర్వన్ నాయక్, చందర్ నాయక్,విఠల్ నాయక్, గౌతం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డిలను కలిసిన నియోజకవర్గ రేషన్ డీలర్లు

ఎమ్మెల్యేను, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన రేషన్ డీలర్లు

నర్సాపూర్, ఆగస్టు 13.ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ల కమీషన్ పెంచినందుకు రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డిని, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ని ఆదివారం రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్‌కుమార్ అధ్వర్యంలో మర్యాధ పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని అదేవిదంగా రేషన్ డీలర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డబుల్ కమీషన్ పెంచిందన్నారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల అధ్యక్షులు ప్రభాకర్,శివ్వంపేట మండల అధ్యక్షులు పాపయ్యచారి, నర్సాపూర్ మండల అధ్యక్షులు నర్సింలు, కౌడిపల్లి మండల అధ్యక్షులు శంకరయ్య,చిలిపిచెడ్ మండల అధ్యక్షులు అంతాగౌడ్, హత్నూర మండల అధ్యక్షులు మల్లేషం తో పాటు రేషన్ డీలర్ల సంఘం నాయకులు పెంటాగౌడ్, చిన్ననర్సింలు,సుధాకర్, ధన్‌రాజ్,సిద్దిరాములు, ఏగొండ, రవిగౌడ్, నియోజకవర్గ రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

సిసి రోడ్లను ప్రారంభించిన కౌన్సిలర్

సిసి రోడ్లను ప్రారంభించిన కౌన్సిలర్ ఇష్రత్ సిద్ధిఖా, దావూద్ తదితరులు

నర్సాపూర్, ఆగస్టు 13.ప్రభాతవార్త: నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డుల్లో ఆ వార్డు కౌన్సిలర్ ఇష్రత్ సిద్ధిఖా మరియు బిఆర్ఎస్ నాయకులు దావూద్ లు సిసి రోడ్లను, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను ప్రారంబించారు.ఈ మేరకు ఈ 3 వవార్డులోని వాటర్ ప్లాంట్ ప్రేమ్ ఇంటి నుండి రెహమాన్ ఇంటి వరకు గల రోడ్డును సిసి రోడ్ల నిర్మాణం చేపట్టగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను కూడ చేపడుతున్నారు. ఈసందర్భంగా వారు ఈ పనులను పూజలు చేసి ప్రారంబించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఇష్రత్ సిద్ధిఖా మాట్లాడుతూ తన వార్డులో మురికి కాలువల నిర్మాణాలు, సిసి రోడ్ల నిర్మాణాలు చేసినట్లు తెలిపారు. ఈ వార్డులో పరిసరాల పరిశుభ్రతను ఎప్పుడి కప్పుడు శుభ్రం చేసున్నామని తెలిపారు. ఈ ప్రారంబించిన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను వెంటనే పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పిఆర్ డిఈ రాధికాలక్ష్మి, ఏఈ స్వామిదాస్, కౌన్సిలర్ ఇష్రత్ సిద్ధిఖా, బిఆర్ఎస్ నాయకులు దావూద్, ఇద్రిస్‌ఖాన్, అయ్యూబ్‌ఖాన్, గంగరాం, మూర్తి, మల్లారెడ్డి,జాన్, ప్రేమ్‌సాగర్,అహ్మద్, యాకూబ్, సల్ల మురళీ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

జలహనుమాన్ ఆలయంలో పూజలు, అన్నదానం

ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అన్నదాతలు తదితరులు

నర్సాపూర్,నర్సాపూర్ రూరల్, ఆగస్టు 13.ప్రభాతవార్త: నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలోఅధిక శ్రావణమాసం 4 వ శనివారం పురస్కరించుకొనిశ్రీ జలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను.సత్యనారాయణ వ్రతాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను భక్తులు నరేశ్‌చౌదరి, సర్వని రాము, సంగమేశ్వర్, బిక్షపతిల చేత ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం, పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదాతలు నరేశ్‌చౌదరి, సర్వని రాము, సంగమేశ్వర్, బిక్షపతిల అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆల య పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు,హనుమాన్ దీక్షా గురుస్వామి పత్రాల యాదాగౌడ్ గురుస్వామి, గ్రామ సర్పంచ్ గుండెశివకుమార్,ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, అన్నదాతలు నరేశ్‌చౌదరి,సర్వని రాము, సంగమేశ్వర్, బిక్షపతి, గ్రామ పెద్దలు బిక్షపతి గౌడ్, పత్రాల ప్రభుగౌడ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం

మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు

నర్సాపూర్, ఆగస్టు 13.ప్రభాతవార్త: మేరి మాతి మేరీ దేశ కార్యక్రమంలో బాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ అధ్వర్యంలో బివిఆర్ఐటి కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఈవెంట్ ను భారత ప్రభుత్వం పారామిలిటరీ 1988 బ్యాచ్ చెందిన బి.సంగమేశ్వర్,రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ సాలిడర్ మోహన్ రెడ్డి లు ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కీర్తించడం ద్వార ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను మరియు విధ్యార్థులను ప్రేరేపించారు.నూతన ఆవిష్కరణలు, పేద వారికి సహాయం చేయడం ద్వార ఎల్లప్పుడు సమాజానికి మరియు దేశానికి పేవ చేయాలని విధ్యార్థులకు ఉద్బోధించారు.ఈ సందర్భంగా బివిఆర్ఐటి కళాశాల డైరక్టర్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దూబె ఈ కార్యక్రమానికి శుబాకాంక్షలు తెలిపారు.అనంతరం దేశానికిఅవిశ్రాంతగా మరియు నిస్వార్థంగా సేవ చేసినందుకు భారత ప్రభుత్వం పారామిలిటరీ 1988 బ్యాచ్ చెందిన బి.సంగమేశ్వర్,రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ సాలిడర్ మోహన్‌రెడ్డి లను అభినందించారు.పంచప్రాణ్ ప్రతిజ్ఞ యువతను సాంకేతిక విధ్యార్థులను బారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా చూడటానికి మరింత సున్నితత్వం కలిగిస్తుందని వారు ప్రకటించారు. ఈకార్యక్రమంలో బివిఆర్ఐటి కళాశాల డిజిఎం బాపిరాజు,ఎన్ఎస్ఎస్ పిఓలు డాక్టర్ ప్రమోద్‌కుమార్, ఎం.రాజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నరు.

జైభీమ్ సంఘం నాయకులను పార్టీలోకి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే

బిఆర్ఎస్‌లో చేరిన జై భీమ్ నాయకులు

పుల్కల్, ఆగస్టు 13, ప్రభాతవార్త: మండలంలోని మంతుర్ గ్రామానికి చెందిన జై భీమ్ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయ్‌కుమార్ తెలిపారు. బిఆర్ఎస్‌లో చేరిన నాయకులకు ఆదివారం ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారన్నారు. బిఆర్ఎస్ చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులపై బిఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జై భీమ్ యూత్ అధ్యక్షులు యాదయ్య, ఉపాధ్యక్షులు మొగులయ్య, సభ్యులు లక్ష్మణ్, అంబయ్య, కేశయ్య, నవీన్, శ్రీధర్, నందు, నాగరాజు, నరేష్, శివ, అరవింద్, అరుణ్ తదితరులు చేరినట్లు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు విష్ణయ్య, దినేశ్ నాయక్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు నర్సింలు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అధిక శ్రావణ మాసం భజనలు

హనుమాన్ ఆలయంలో భజనలు చేస్తున్న భక్తులు

చౌటకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులో ఆంజనేయస్వామి వారి ఆలయంలో అధిక శ్రావణ మాసం ఏకాదశి పర్వదినాన్ని పురష్కరించుకుని భక్తులు భక్తి శ్రద్ధలతో భజన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన కాశీవిశ్వేశ్వర భజన మండలి ఆధర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల భక్తులు భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి మాసంలో వచ్చే ఏకాదశి పర్వదినం రోజున ఆలయంలో భజనలు చేస్తూ ఉండటం గ్రామంలో ఆనవాయితీగా వస్తోందని భజన మండలి బాధ్యులు పేర్కొన్నారు.

చౌటకూరులో ఇంటింటికి 4 మొక్కలు

ఇంటింటికి మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

చౌటకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులో హరిహారం కార్యక్రమాన్ని పురష్కరించుకుని గ్రామంలోని ఆదివారం ఇంటింటికి 4 మొక్కల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య, పంచాయితీ కార్యదర్శి సందీప్ గౌడ్‌లు ఇంటింటికి తిరిగాడుతూ మొక్కలు అందించి ఇంటి వాసులకు తగు సూచనలు చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటితే గ్రామం పచ్చదనంతో కళకళ లాడుతుందని, చెట్లు ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని కాబట్టి గ్రామం ఆరోగ్యంగా ఉండే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకుంటూ చెట్లుగా ఎదిగేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు బాలరాజ్, దుర్గయ్య, మాణెమ్మ, లక్ష్మయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్లు పంపిణీ

-2లక్షలతో 350 మందికి బూట్లు, పైతాపులు

విద్యార్థులకు బూట్లు పంపిణీ చేస్తున్న ప్కారల రాంరెడ్డి

చౌటకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త: తన సంపాదనలో 20 శాతం గ్రామాభివృద్ధికై సంక్షేమ కార్యక్రమాల అమలుకు వినియోగించనున్నట్లు ట్రస్ట్ అధినేత ప్కారల రాంరెడ్డి తెలిపారు. ఆదివారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను ఆర